## ఘనంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



8


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 01 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 08


# మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్ వైర్ చోరీ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఇబ్రహీంపూర్, మాధారం, సోమయ్యకుంట తండాలో వ్యవసాయ బావుల వద్ద ఉన్న మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్ చోరీ చేసిన సంఘటన గురువారం అర్థరాత్రి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపూర్‌లో లక్ష్మి తండా రహదారిపై దొరగొల్ల మల్లయ్య పొలం వద్ద ఉన్న 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను, సోమయ్య కుంటతండా సమీపంలో 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి అందులో నుండి కాపర్ వైర్‌ను చోరీ చేశారు. అదేవిధంగా మాధారంలో కెనాల్‌పై మారబోయిన రాజు వ్యవసాయ భూమి వద్ద ఉన్న 16కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని కాపర్‌వైర్‌ను సైతం దొంగలు ఎత్తుకెళ్లారు. రెండేళ్ల క్రితం ఇదే ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి కాపర్‌వైరును దొంగలించిన దుండగులు మరోసారి కూడా ఇలా జరుగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఆయా గ్రామాలలోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మూడు గ్రామాలలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీలో ఒకే ముఠాకు చెందిన వారే చోరీ చేసినట్లు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అర్థరాత్రి సమయంలో దొంగలు సంచరిస్తుండడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ వరుస సంఘటనలపై పోలీసులు తగు చర్యలు తీసుకుని దొండతనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. కాగా మూడు గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్‌వైర్ చోరీపై



రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఖిలాషాపూర్ విద్యుత్ ఏఈ రవీందర్ తెలిపారు.

# జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు

### ఎన్నికల నియమావళిని పాటించాలి
### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు ఉన్నందున జిల్లాలో తక్షణమే ఎన్నికల నియమావళి అమలులో ఉందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ రానుందని మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తివుతందని ఆయన తెలిపారు.ఎన్నికల కోడ్ ఉన్నందున ర్యాలీలు,సభలు,సమావేశాలకు సంబందించిన అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వారి ప్రచారంలో నేతలు కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యాలు చేయరాదని పేర్కొన్నారు.ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూ దదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయరాదని అన్నారు.సోషల్ మీడియాలో ఇతరుల ను కించపరిచే విధంగా పోస్టులు పెట్టవద్దని ఎస్పీ కోరారు.ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం



వివరాలు మెయిన్‌లో...

రోడ్డు భద్రత పాటిస్తే ప్రమాదాల నివారణ

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

రోడ్డు భద్రత మాసోత్సావాల ముగింపు సభ

## గంబీరంగా చూస్తున్నా.. నేను కొడితే మాములుగా ఉండదు




- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే..నట్టేట్లో ముంచారు
- కాంగ్రెస్ నేతలు దొరికితే..ప్రజలు కొట్టెట్టు ఉన్నారు
- ఫిబ్రవరీలో బిఆర్ఎస్ భారీ బహిరంగసభ
- తెలంగాణలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశే ఖర్‌రావు

వివరాలు మెయిన్‌లో...

# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్యలను గుర్తించాలి
### అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు

**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి;**వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా రాన్ను పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాయలయ సమావేశపు మందిరంలో గ్రామ పంచాయితీ,మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు,మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఫిబ్రవరి 1 వ తేదీ నుండి పది రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామాలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు,పైపు లీకేజీలు,నూతన పైపులైన్ల ఏర్పాటు గేట్ వాల్స్‌ల లీకేజీలను గుర్తించి నివేదిక అందజేయాలని అదేశించారు.గ్రామాలలో మంచినీటికి సంబందించి ఏదైనా సమస్య ఉండి మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా జరగ పోతే ప్రత్యామ్నాయంగా గ్రామాలలోని ప్రయివేటు బోర్ వెల్ బావులను గుర్తించాలని సూచించారు.నీటి సమస్య ఉన్నప్రాంతాల్లో నీటి సరఫరాకు ట్యాంకర్లను పంపడానికి కార్యాచరన సిద్ధ చేయాలని అదేశించారు.గత వేసవిలో సమస్య ఎదురైన గ్రామాల్లోనే కాక అన్నిచోట్ల నీటి పంపులు, పైపులను తనిఖీ చేయాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిశ్కరించి వచ్చే ఐదు నెలల పాటునీటి సరఫరా సాఫీగా సాగేలలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.త్రాగునీటి సరఫరాలో ఎదురౌతున్న అంవాంతరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా గ్రామ,మండల స్థాయి కమిటీల ఏర్పాటు చేయనున్నామని కమిటీలతో పాటు అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తిస్తారని తెలిపారు.వీటిని పరిశ్కరించడం ద్వారా నీటి సరఫరా ఇక్కట్లను అధిగమించేందుకు మిషన్‌భగీరథ నీటి వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు.రానున్న వేసవిలో త్రీగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పరిశ్కార దిశగా చర్యలుచేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలుక్టర్లు అశోక్ కుమార్,విజయ లక్ష్మి జిల్లా పంచాయితీ అధికారి నారాయణ రావు,మండల ప్రత్యేక అధికారులు,మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారు,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు,ఎంపిఓలు పాల్గొన్నారు.



# బాబు మృతి పార్టీకి తీరని లోటు




**ప్రజాపక్షం/ నర్సంపేట:** ఎంసిపిఐ(యూ) సీనియర్ నాయకుడు గాదెగోని బాబు మృతి పార్టీకి తీరని లోటని కేంద్ర కమిటీ సభ్యులు సభ్యులు గోనె కుమారస్వామి, పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్నలు అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట గ్రామానికి చెందిన ఎంసిపిఐ (యూ) సీనియర్ నాయకుడు గాదెగోని బాబు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ బాబు గారు పార్టీ సిద్ధాంతం కోసం, నమ్మిన ఆశయాన్ని వదలకుండా,పార్టీకి ఎంతమంది వెన్నుపోటు పొడిచిన వెరవకుండా, తుది శ్వాస వరకు అమరుల బాటలో నడిచాడు అన్నారు .తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా వెనకకు తగ్గకుండా,ఆదర్శవంతంగా నిలిచాడు అన్నారు. నాడు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ నాయకత్వంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలు , పోరాటాల్లో కామ్రేడ్ బాబు గారు చురుకుగా పాల్గొన్నారు .పార్టీపట్ల ప్రజల పట్ల, అచంచల విశ్వాసం కలిగిన కామ్రేడ్ గాధగొని బాబు మరణం ప్రజా ఉద్యమాలకు , ఎంసిపిఐ(యు) పార్టీకి తీరనిలోటు అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధ ,కనకం సంధ్య , మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న,నూకల ఉపేందర్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ ,సీనియర్ నాయకులు నాగేల్లి కొమురయ్య ,కుసుంబ బాపురావులు, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, అనుమాల రమేష్, కర్నే సాంబయ్య, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో సన్మార్గం సత్ ప్రవర్తన శిక్షణ

## కుసుమ శ్రీనివాస్ ,కొలనుపాక సుమన్ శాస్త్రి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వేసవి కాలం సెలవుల్లో బడి ఈడు పిల్లల ను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు సన్మార్గం సత్ ప్రవర్తన శిక్షణ శిబిరాన్ని హనుమకొండ జిల్లా కేంద్రం లోని యాదవ నగర్ ప్రో గ్రెస్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు కుసుమ శ్రీనివాస్ ,కొలనుపాక సుమన్ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా పబ్లిక గార్డెన్ లోని నెరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనవరి నెల 31 నుండి అడ్మిషన్‌లు ప్రారంభమవుతాయని ఏప్రిల్ వరకు అడ్మిషన్‌లు కొనసాగుతాయని చెప్పారు.మీ పిల్లలకు మంచి అలవాట్లు ఆలోచన ఉండాలి అని కోరుకునే ప్రతి తల్లిదండ్రులు మంచి భవిష్యత్తు కోసం పిల్లలను తప్పకుండా శిక్షణ లో చేర్పించాలని కోరారు. తదుపరి వివరాల కోసం సెల్ నెంబర్ లో 9849267993, 9908443451 సంప్రదించాలని కోరారు.

# జనగామలో జరిగే సిపిఐ బహిరంగ సభ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 4వ తేదీన జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గబ్బెట, కోడూరు, కంచనపల్లి గ్రామాలలో ప్రజలను కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టి నాయకులు పసుల దానియేలు, చిట్యాల ఉప్పలయ్య, దైద దానియల్, జెనిగల అంజయ్య, వెంకన్న, యాదయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

# ఐలన్నకు ఘన సత్కారం



**ప్రజాపక్షం/చిట్యాల :** చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక జర్నలిస్టు రాష్ట్ర అవార్డును అందుకున్నందున పురస్కరించుకుని శుక్రవారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాగా వ్యవహరించే జర్నలిస్టు ఐలన్న ఉమ్మడి వరంగల్ జిల్లా మారుమూల ప్రాంతం గోపాలపురంలో పుట్టి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికితీస్తూ పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ అనేక సమస్యలను వార్తల పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు సేవలు అందించి పత్రికా రంగంలో ఎదిగి రాష్ట్ర అవార్డు ను అందుకోవటం చిట్యాల మండల ప్రజల అదృష్టంగా భావిస్తున్నాం అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా దళితుల పేదల పక్షాన పని చేస్తూ పేదల అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తూ పేదల పక్షాన నిలుస్తున్నదనీ అని పేర్కొన్నారు ముమ్ముందు ఇంకా జర్నలిస్ట్ ఐలన్న ఎదగాలని ఎన్నో అవార్డులను అందుకోవాలని కొనియాడారు ఈ *కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, చిట్యాల మండల యూత్ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మ ణ్ ,గౌడ్ కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ శీలపాక రాజేందర్ , వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య, చిట్యాల యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్లంరాజు, నాయకులు బుర్ర మల్లేష్, గోల్కొండ నాగరాజు, డీలర్ శీలపాక రాజేందర్ అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయ అధికారులు డాక్టర్ పోల శ్రీనివాస్ సహాయ సంచాలకుడు, సహాయ సంచాలకురాలు డాక్టర్ నాగమణి పశు రోగ నిర్ధారణ విభాగం, డాక్టర్ ధర్మానాయక్, మండల పశు వైద్యాధికారి ఆత్మకూరు డాక్టర్ వినయ్, వీఏఎస్ జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడు తూ.. పెంపుడు జంతువుల పట్ల పెంపకంపై అవగాహన కల్పించారు. జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.

# శ్రీజ్ఞాన సరస్వతి వసంత పంచమి మహోత్సవాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** శ్రీజ్ఞాన సరస్వతి దేవి పీఠం వరంగల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న వసంత పంచమి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు బ్రహ్మశ్రీ పవన్‌కుమార్ శర్మ తెలిపారు. 3న అక్షరాభ్యాసం జరుగుతుందన్నారు. ప్రత్యేక అభిషేక కలశ సంకల్పం పూ జతో ఆటు సామూహిక మహా సరస్వతి యాగం, బీజాక్షర లేఖనం, అమ్మవారి అభిషేకం చేసిన తేనెతో విద్యార్థులకు, పదేళ్ల లోపు పిల్లలకు ఉచితంగా నాలుకై బీజాక్షర లేఖనం చేయబడునని, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని ఆలయ ప్రధాన అర్చకుడు శర్మ తెలిపారు.

# మల్లిఖార్జున ఖర్గే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గంగలో స్నానాలు చేస్తే పాపాలు, దరిద్రం పోతదని వక్రీకరిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ మట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని హిందుత్వ వాది, బిజెపి జిల్లా నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అన్యమతస్తుల తీర్ధయాత్రలకు సబ్సిడీలు ఇచ్చినట్టు హిందూ యాత్రలకు ఎలాంటి సబ్సిడీలు లేవు మా ఆచారాలు, యాత్రల వల్ల ప్రభుత్వాలకు ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుతుందని, తిరిగి మళ్ళీ ప్రజలందరికి ప్రభుత్వాలు ప్రజలకు ఖర్చు చేస్తున్నాయి. ఉత్తర ప్రదేవ్ ప్రభుత్వం మహ కుంభమేళాకు 5500 కోట్లు ఖర్చు చేస్తే కుంభమేళా కేవలం 45 రోజులలో రూ. 25 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు నేరుగా పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 6 లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ కుంభమేళా ద్వారా ఉపాధీ దొరుకుతుంది. కుంభమేళా జరిగే ప్రయాగరాజ్ ప్రాంతంలో ముందస్తుగా అక్కడ జరిగిన పనులకు గాను 45 వేల కుటుంబాలకు పని దొరికి ఉపాధీ లభించింది. ఈ విధంగా కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి దొరకడం వల్ల పేదరికం తగ్గుతుందని అన్నారు. మల్లిఖార్జున ఖర్గే భేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌లతో కలిసి ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బందితో మొత్తం కలిపి 69 మందికి ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెజారిటీ బీసీ ప్రజలు సంఘటితం కావాలి

## విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఫిబ్రవరి రెండవ తేదీన వరంగల్ ఆర్ట్స్ అండ సైన్స్ కళాశాల సుబేదారి ప్రాంగణంలో జరుగుతున్న బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని, 90 శాతం బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల బాధ్యతగా గుర్తించాలని విశ్రాంత ప్రొఫెసర కూరపాటి వెంకట నారా యణ పిలుపునిచ్చారు. శుక్రవారం తన స్వగృహములో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూరపాటితో పాటు ప్రొఫెసర దినేష్ కుమార్, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్, సీనియర్ అడ్వకేట్ గుడిమల్ల రవికుమార్, ధారబోయిన సతీష్. కేయూ పరిశోధక విద్యార్థి సూత్రపు అనిలతో కలిసి పాటు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గుర్తించబడిన 34 వెనుకబడిన కులాల జనాభా రాష్ట్ర మొత్తం జనాభాలో 54 శాతం లేదా 2 కోట్ల 40 లక్షల వరకు ఉంటుందని స్వాతంత్రం వచ్చినా, 75 సంవత్సరాల నుండి రాజ్యాంగం అమలు జరుగుతున్నప్పటికీ వెనుకబడిన కులాల రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు మాత్రం మారలేదన్నారనీ అన్నారు. ఐక్యత తోటి మాత్రమే అధికారం సాధ్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా వరంగల్‌లో నిర్వహించబడుతున్న బిసి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయడానికి వివిధ జిల్లాలు ,పట్టణాలు, గ్రామాల నుండి వేలాదిగా తరలి రావలసిన అవసరం ఉందని విశ్రాంత ఉద్యో గులను, ఉద్యోగులను, విద్యార్థులను, యువకులను నిరుద్యోగులను, కార్మి కులను, రైతులను, రైతు కూలీలను మహిళ సోదరీలను పిలుపునిచ్చారు. ఆధునీకీకరణ యుగంలో వృత్తులు కోల్పోయిన బీసీ ప్రజలకు ఉపాధి ఆదాయాల కల్పన కొరకై ఎలాంటి కేంద్ర పథకాలు ఇవ్వలేక పోయారని సంపద సృష్టికర్తలని చెప్పుతూ ధనిక వర్గాలకు మాత్రమే లక్షల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇస్తున్నారనీ ఎద్దేవా చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగులు , నిరుద్యోగులు మేధావులు, వృత్తి కులాల ప్రజలు నిత్యం అణిచివేత నిర్లక్ష్యం పక్షపాతం వివక్షత అనుభవిస్తూనే ఉన్నారని 75 సంవత్సరాల నుండి గౌతు లచ్చన్న కొండా లక్ష్మ ణ బాపూజీలాంటి అనేకమంది బీసీ నాయకులు అవమానాలకు గురయ్యారనీ బీసీ ప్రజలు ఈ సారి మళ్లీ మోస పోకూడదని బీసీ నాయకులకు గుర్తు చేస్తున్నాం ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం నాయకులు విద్యార్థులు ఉద్యోగులు బుద్ధి జీవులు కుల సంఘాల నాయకులు అందరూ చిత్తశుద్ధితో సభ విజయవంతం కావడానికి సహకరించాలని అన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న ఘనపూర్ డీఈ వై రాంబాబు, ఘనపూర్ పట్టణ ఏఈ పి శంకర్, కొడకండ్ల ఇంచార్జి ఏఈ జి రాకేష్, ఘనపూర్ పట్టణ లైన్‌మెన్ వాసం శ్రీధర్‌లను ఐఎన్‌టీయూసీ327 విద్యుత్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘనపూర్ డీఈ ప్రతి సమస్యను దగ్గరుండి పరిష్కరిస్తు న్నారని, వారు ఒక సంఘానికి నాయకులైనందున ఉద్యోగులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నారన్నారు. ప్రతి ఉద్యోగి డీఈకి తోడ్పాటు అందిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఘనపూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఒడ్డేపల్లి యాదగిరి, బోసాని రాజ్‌కుమార్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఫయాజ్, కోశాధికారి గబ్బెట సుధాకర్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, వీరస్వామి, చంద్రశేఖర్, రాజేందర్, లక్ష్మి, వెంకటేష్, రమణాచారి, దేవిక, షాహిన్, అన్వర్




పాషా, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిసిలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభను బిసిలు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేడారపు సుధాకర్ పిలుపునిచ్చారు. వారి వెంట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్ గౌడ్, బీసీ నాయకులు తాళ్లపెల్లి సుభాష్ గౌడ్, విజయ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మాచర్ల రమేష్‌గౌడ్, అంజయ్య, యాదగిరి, బైరి అనిల్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఫిబ్రవరి 2వ తేదీన



హన్మకొండలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల మైదానంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంఘం నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు హాజరై మాట్లాడుతూ సభ విజయవంతానికి బీసీలందరు దండెత్తి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకలు కడుదూరి ప్రభాకర్, పెనుగొండ రమేష్, డా. చందామల్లయ్య, ఎల్లేష్, కృష్ణ, వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, సోమశేఖర్, సునీల్, అంజి, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకుగాను పాలకుర్తి పోలీసులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్ఐ దూలం పవన్ కుమార్, కానిస్టేబుల్‌లు వల్లాల రాజ్‌కుమార్, పొలాస యాకయ్య, బండిపెల్లి మారయ్య, గోవర్ధన్‌లకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగుల అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డుతో మరింత బాధ్యత పెంచాలన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు తీసుకున్న వారిని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ అభినందించారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నతమైనది

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని హెచ్ఎం బానోతు రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మచ్చ చిరంజీవులు ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ఎం మాట్లాడుతూ పదవి విరమణ పొందిన తరువాత కూడా చిరంజీవులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి, గెజిటెడ్ హెచ్ఎం మొగిలిచర్ల చంద్రమౌళి, మెట్టుగారి ఐలయ్య, పింగళి విజయ




పాల్ రెడ్డి, బిట్ల రవిశంకర్, తరిగొప్పుల కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి, వివిధ సంఘాల జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు విజయ, జోసెఫ్ బేబి, యూసుఫ్ పాష, అమర్నాథ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండాహెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడుపవద్దని, ఈ నియమాలను ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** హక్కులపై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ నాగేశ్వర చారి అన్నారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు కులవివక్షకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజయ్య, ఆర్ఐ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ అర్చన

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఆర్యవైశ్య కులస్థుల ఆరాధ్య దైవం, కులదేవత అయినటువంటి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు చెప్యాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు జిడిగం బిక్షపతి, గ్రామ అధ్యక్షులు బెజుగం లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు మాశెట్టి వేణుగోపాల్, జిడిగం కృష్ణమూర్తి, జిడిగం రవితేజ, జిడిగం శ్రీనివాస్, శివశంకర్, కనకయ్య, మహేష్, రామరాజేశం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## బిళ్ల యాదవరెడ్డికి పరామర్శ



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిళ్ల యాదవరెడ్డి (రిటైర్డ్ ఉపాధ్యాయులు)ను హన్మకొండలోని ప్రముఖ వైద్యులచే శస్త్రచికిత్స జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు హాస్పిటల్‌కు వచ్చి వారిని పరామర్శించి ఆరోగ్య క్షేమాలను తెలుసుకుని దైర్యంగా ఉండాలన్నారు. వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల పార్టీ యువజన నాయకులు చింత పరుశరాములు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తిగౌడ్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ యూత్ అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్‌భాగ్యమ్మ దంపతుల కూతురి ఎంగేజ్‌మెంట్ కార్యక్రమానికి దేవరుప్పుల పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమమూర్తి గౌడ్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట మండల కాంగ్రెస్‌నాయకులు చిలుకూరి నరసయ్య, తీగల కొండయ్య, కారుపోతుల మహేందర్, పాము యాకస్వామి, నరేష్, సురేష్, సతీష్, అశోక్, గొడిశాల ఉప్పలయ్యలున్నారు.

## బ్యాంక్ మేనేజర్‌కు ప్రశంసాపత్రం అందజేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉత్తమ సేవలందించిన ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులకు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి, దేవరుప్పుల మండల యూనియన్ బ్యాంక్ మేనేజర్ తరుణ్ సక్సేనాకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రశంసాపత్రాన్ని అందజేయడం జరిగింది.

## దేవరుప్పుల బాలయేసు పాఠశాలను సందర్శించిన అధికారులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:**మండల కేంద్రంలోని బాలయేసు పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా, అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, బాలయేసు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి వినతిపత్రాన్ని అందజేసిన విషయం తెలిసిందే.అందులో భాగంగానే శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు పాఠశాలను ఎంఈవో రవీందర్, జిల్లా ఏసీ రవి కుమార్ పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు.

# సమయం అత్యంత విలువైనది వృధా చేయవద్దు

ఎస్సై పవన్ కుమార్



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** సమయం అత్యంత విలువైనదని దానిని వృధా చేయవద్దని నేటి యువత అత్యధిక సమయాన్నిసెల్ ఫోన్లకు కెటాయిస్తూ తమ విలువైన సమయాన్ని కోల్పోతునారని అన్నారు శుక్ర వారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠ శాల మహాదేవపూర్ కాంప్లెక్స్ పరిధిలో ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు మద్కు మధు ఆధ్వర్యంలో,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బండం రాజి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ముఖ్య అతిథిగా మహాదేవపూర్ ఎస్సై పవన్‌కు మార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన టా లెంట్ టెస్ట్‌లో విజేతలు కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠ శాల విద్యార్థిని అలేఖ్య,జిల్లా పరిషత్ బాలికల పాఠ శాల విద్యార్థిని మస్క యక్షిత,మొహమ్మద్ ఇఖ లను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమయం అత్యంత విలువైనదని దానిని వృధా చేయ కుండా విద్య,మంచి పనులకు ఉపయోగించి ఉన్న తంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఎలాంటి కారణం లేకుండా సమ యాన్ని వృధా చేయకూడదని అన్నారు.నేటి యువత సెల్‌ఫోన్లకు బానిసలై తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారని విద్యార్థులు తమ విలువైన సమ యాన్ని పుస్తకాలకు కెటాయించి వినియోగించుకోవా లని పాధ్యాయులు నేర్పిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు,సమా జంలో ఉపాధ్యాయులు నిస్వార్థంగా సేవ లందిస్తారని ప్రతీ విద్యార్థిని సమానంగా చూస్తూ వారు భవిష్యత్తులో ఎదిగేలా తీర్చిదిద్దుతారని ఎల్లప్పుడూ వారిని గైర విస్తూ వారి సూచనలను పాటించాలని అన్నారు.అనంతరం ఉపాధ్యాయుల మద్కు మధు,బండం రాజి రెడ్డి మాట్లా డుతూ టాలెంట్ టెస్ట్‌లో విజయం సాధిం చడం అభినందనీయమని మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఫిబ్రవరి నాలుగున జిల్లా స్థాయిలోజరిగే టాలెంట్ టెస్ట్‌కు హాజరౌతారని అన్నారు.ఇలాగే విద్యా ర్థులు విద్యతో పాటు క్రీడలు,టాలెంట్ టెస్ట్,క్రీడల్లో పాల్గొనడానిక ఆసక్తి చూపి విజయాలుసాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయురాలు బొక్కల సరిత, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి,దేవేందర్ రెడ్డి,సారంగా పాణి,పద్మతో పాటు మండలంలోని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** జాతీ య మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్‌ఆ ర్‌సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్‌ను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆవిష్క రించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి నేషనల్ జనరల్ సెక్ర టరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొ గుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లా డుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుస రించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని ఆయన అన్నా రు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామా జిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్‌హెచ్‌ఆర్‌సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధి కారి శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరి కృష్ణ, స్టేట్ సోషల్ మీడియా కోకన్వీనర్ కోడి పాక రవి, జిల్లా అధికార ప్రతినిధి కట్టయ్య యాదవ్, మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, కన్నాయిగూడెం మండలా ల అధ్యక్షులు రవి, రాము, రాజు, రమేష్, శ్యా మ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల, ములుగు మండల ఉపాధ్యక్షురాలు బుద్దే మల్ల య్య, వెంకటాపూర్ మండల ప్రధాన కార్య దర్శి లతా ప్రేమ్‌సాగర్, ములుగు పట్టణ ప్రధా న కార్యదర్శి బలుగూరి జనార్ధన్,పాల్గొన్నారు.



## చిర్రా, చిటికే, డప్పుతో ప్రతి ఒక్కరు కదలాలి



ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సీనిగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవష్కరణ

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి :** చిర్రా,చిటికే,డప్పుతో ప్రతి ఒక్క మాదిగ జాతి బిడ్డ వచ్చే నెల 7న ఎస్సి వర్గికరణ కోసం జరిగే భారీ సాంస్కృతిక ప్రదర్శకు అందరు తరలి రావాలని సీనిగేయ రచ యిత,నంది అవార్డుగ్రహిత మిట్టపల్లి సురేందర్ పిలుపు నిచ్చారు.శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్,ఎమ్ఎస్పి జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాదిగ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిట్టపెల్లి సురేందర్ మాట్లాడుతూ..గత 30 సంవత్సరాలుగా ఒకే ఒక్కడుగా మంద కృష్ణ మాదిక వర్గీకరణ ఉద్యమం ప్రారంబించారని,ఎస్సివర్గీకరణ చివరి దశకు వచ్చింద న్నారు.ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్షడ ప్పులు వేలగొంతుల భారీ ప్రదర్శన డప్పు చప్పుడు ప్రపంచ స్థాయికి వినిపించే విధంగా జరుగుతున్న సభకు జాతి బిడ్డలు లక్షలల్లో డప్పులతో తరలి రావాల న్నారు.ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు కుల,మతాల,పార్టీలకు అతితంగా సంబంద వర్గాల మద్దతు తెలుపుతున్నా రని,పండగ వాతావరణంలో ఫిబ్రవరి 7న ఇంట్లో ఉన్న వారంత హైదరాబాద్ కు భారీగా తరలిరావాలని మిట్ట పల్లి కోరారు.అనంతరం 7న జరిగే లక్షడప్పులు వేల గొంతుల భారీ ప్రదర్శిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుల్ల శ్రీనివాస్,ఎమ్మార్పీస్ నాయకులు నోముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధభేరికి వేలాదిగా తరలిరావాలి

### ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం
### మెపాములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని మెపా ములుగు జిల్లా ప్రధాన కార్య దర్శి కుక్కల నాగరాజు అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో మెపా(ముదిరాజ్ ఎంప్లా యిస్ అండ్ ప్రొఫెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యా లయంలో జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముది రాజ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి కుక్కల నాగరాజు మాట్లాడుతూ తరతరాలుగా కొన్ని సామాజిక వర్గాల చేతిలోనే అధికార పాలన పగ్గాలు ఉండడం చేత వెనుకబడిన బిసిలంతా ఏకమయ్యే సమయం ఆసన్నమైందన్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం నాడు హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బిసి రాజకీయ యుద్ధ భేరీ నిర్వహిం చడం జరుగుతుందని, ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బిసి కులాల ప్రాతినిధ్యంతో ఘనంగా నిర్వ హించనున్న ఈ బిసి మహాగర్జనకు మెపా ములుగు జిల్లా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని జిల్లా కమిటీ తెలిపింది. 78 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో బిసిల స్థానం రోజు రోజుకు దిగజారి పోతుందని అభిప్రాయ పడ్డారు. బిసిలను, ఓటర్లుగా ఓట్ల రాజకీయం కోసమే వాడి రాజ్యాధికారానికి దూరంగా చేసారని అన్నారు. ఈడబ్ల్యూఎస్, క్రిమిలేయర్ పేరిట మన రిజర్వేష్లను మనకు కాకుండా చేశారని తెలిపారు. ఫిబ్రవరి 2న ఓరుగల్లు గడ్డమీద రాజకీయ యుద్ధ భేరీ మోగిద్దామని పిలుపునిస్తూ ప్రతి బిసి బిడ్డ ఫిబ్రవరి 2న జరిగే బిసి రాజ్యాధికార సాధనలో పాల్గొనాలని ములుగు జిల్లా కమిటీ పిలుపునిస్తుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఉప సర్పంచ్ సాధు రాజు ముదిరాజ్, మెపా జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్, వెంకటాపూర్ మండలా ధ్యక్షుడు మేకల రమేష్, కుక్కల కౌశిక్, నర్స భద్రయ్య, కాసర్ల కుమార్, చిగురు దేవేందర్, మేకల రవీందర్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ నూతన మండల అధ్యక్షునిగా రాజు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం నాయకులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలోమండల కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. పద్మశాలి మండల అధ్యక్షుడు గా దూడం రాజు,ఉపాధ్యక్షులుగా ఆడిచెర్ల బలరామ మూర్తి,ప్రధాన కార్యదర్శిగా కుడికాల రాజేందర్,సహ యకార్యదర్శిగా ఆనందపు రాజేందర్,కోశాధికారిగా నాగుల సాంబశివుడు,ప్రచార కార్యదర్శిగా పెంట రంజిత్ కుమార్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలి పారు,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్య క్షలు ఎలగొండ రాజేంద్రప్రసాద్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్ర టర్ అడ్డగట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేస్తాం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** గ్రీన్ ఫీల్డ్‌హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని భూపాలపల్లి రెవెన్యూ అధికారి రవి తెలిపారు.ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని తహసిల్దార్ కార్యలయంలో తహసిల్దార్ విజయలక్ష్మి రామకృష్టపూర్ (టి) గ్రామస్థుతో ప్రత్యేక సమవేశం నిర్వహించారు.ఈ సమావేశానికి భూపాలపల్లి రెవెన్యూ అధికారి రవి హాజరైయ్యారు.వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భూముల విలువలు పెంచడానికి కార్పొటేషన్ కింద దరఖాస్తు సమర్పించడం జరిగిందన్నారు.రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని రైతులందరు సహకరించాలని రెవెన్యూ అధికారి రవి కోరారు. రైతులకు న్యాయం చేయడమే తమ భాధ్యత అన్నారు.ఈ సమావేశంలో ఆర్ఐ సంతోష్, అధికారులు, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కాటారం :** దావోస్ పర్యటనలో వివిధ కంపెనీలతో 180000 వెల కోట్ల ఒప్పందాన్ని ఖరారుచేసుకుని విజయవం తంగా దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం మొదటి సారిగా కాటారం మండలానికి వచ్చిన రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖా మంతి దుద్దిళ్ల శ్రీధర్ బాబును నాయకులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం మండలకేం ద్రంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాబు,వీరాపూర్ మాజీ సర్పంచ్ వేమునూరి రమేష్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి మహేష్, నాయకుల రవించర్ రావు భూపెల్లిరాజు,గడ్డం కొమురయ్యయా దవ్,ఆత్మకూరి కుమార్‌యాదవ్‌బీరెల్లి మహేష్ పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాపై ఆరా తీయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఇంటింటికి వెళ్ళి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై ఆరా తీయాలని, ఫిబ్ర వరి, మార్చి ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి మిషన్ భగీరథ వాటర్ సప్లయి గురించి అడిగి తెలు సుకొని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళి కలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం అనుభవంలో దృష్టిలో పెట్టుకొని వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు, లోకల్ బోర్‌వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ వరం గల్ సిఈ కె సురేష్, ఎస్ఈ మల్లేశం, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈలు, ఏఈలు, 9 మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు, జిల్లాలోని పంచా యతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం..

* బాధితులను పరామర్శించి దైర్యం చెప్పిన పూజల హరికృష్ణ



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో బాకీ బిక్షపతి లక్ష్మి కి చెందిన పెంకుటిల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్దమైపోయిందని బాధితులకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం జరిగిన సంఘటనను తెలుసుకొని వెంటనే కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ఇరువై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సిద్దిపేట అర్బన్ మండల తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వ పరంగా కూడా ఆదుకునేలా తహసీల్దార్ చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే బాగుంటుందని తెలిపారు. కాయకష్టం మీద ఆధారపడ్డ నిరుపేద కుటుంబం ఉన్న ఇల్లు కాస్త దగ్ధం కావడంతో రోడ్డున పడిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాన్నారు. ఇల్లు దగ్దమైన విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ సలీం వెంటనే ఆర్ఐ నర్సింలును సంఘటన స్థలానికి పంపించారు. తహసీల్దార్ ఆదేశంతో ఆర్ఐ నర్సింలు దగ్దమైన ఇంటిని పరిశీలించి,పంచనామా చేసి తహసీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు పంపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో అత్తుఇమామ్,,ఫయాజుద్దీన్,లక్ష్మి నారాయణ,కవిత,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి భయమెందుకు...?




ప్రజాపక్షం/శివ్వంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు జరిపేందుకు ఎందుకు భయపడుతుందని ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం ఏదుల్లాపూర్‌లో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని, గ్రామాలు పూర్తిగా అభివృద్ధిలో కుంటుపడుతున్నాయన్నారు. సంవత్సరం దాటినా సర్పంచ్ ఎన్నికలు పెట్టడానికి తీవ్ర భయాందోళను ప్రభుత్వం గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగీల ఆంజనేయులు, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

# దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మెరీడియన్ విద్యార్థి ఎంపిక...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పట్టణ కేంద్రంలోని మెరీడియన్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న లక్ష్మి కాంత్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి పిల్లలను కేవలం చదువులో మాత్రమే కాకుండా క్రీడలలో రాణించేందుకు విశాలమైన ఆటస్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. లక్ష్మి కాంత్ తన ప్రతిభను చాటి టోర్నమెంట్‌కు ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్‌లు దేవేందర్‌రెడ్డి,రాజా వెంకట్‌రెడ్డి,ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి,కోచ్ ఆనంద్,ఉపాధ్యాయులు కలిసి లక్ష్మి కాంత్‌ను అభినందించారు.

# కొండాపూర్ పలు గ్రామాల్లో నేడు విద్యుత్ అంతరాయం



ప్రజాపక్షం/ కొండాపూర్‌: కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ 33/11 కెవి. విద్యుత్ సబ్ స్టేషన్ ,గొల్లపల్లి 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల పనుల నిమిత్తం ఈ రోజు 12 గంటల నుండి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా వేయబడుతుందని అంతరాయానికి వినియోగదారులందరూ సహకరించాలని కొండాపూర్ విద్యుత్ అధికారులు తెలిపారు.

# మాజీ చైర్మన్ జితెందర్‌గౌడ్‌కు సన్మానం



ప్రజాపక్షం/రామాయంపేట,: రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్‌ను తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు శుక్రవారం సన్మానించారు. మున్సిపాలిటిలో ఉత్తమ సేవలు అందించి నందుకు పార్టీ నాయకత్వం సన్మానించినట్లు జితెందర్‌గౌడ్ తెలి పారు. సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌రెడ్డి, మాజీ స్పీకర్ మదుసూదనచారి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండలంలోని ఇటిక్యాల, దౌలాపూర్, గొల్లపల్లి గ్రామాలలో అంతర పంటలుగా సాగు చేస్తున్న పోలాలను తోర్నాల డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు సందర్శించారు. శుక్రవారం వారు క్షేత్ర ప్రదర్శన చేసి రైతులకు పలు సూచనలు,సలహాలు అందజేశారు. పామాయిల్ తోటలో అంతర పంటగా సాగు చేస్తున్న కంది, ఆకుకూరల సాగు చేస్తున్న రైతులతో మాట్లాడారు. సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తోర్నాల డాట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.విజయ్, పల్లవి, వ్యవసాయాధికారి వసంతరావు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు దొంగ ధర్నాలు చేస్తున్నారు...

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, గిరి కొండల్‌రెడ్డి




ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : చేర్యాల ప్రాంతం ఉద్యమాల పురిటి గడ్డ అని, ఈ ప్రాంతంలో నీ ఆటలు సాగవని, వక్రబుద్ది రాజకీయాలు స్థానిక జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి మానుకోవాలని అధికారంలో ఉన్నప్పుడు చేతగాని బిఆర్ఎస్ నాయకులు.. ప్రభుత్వంకు అందించిన పిజిబిలిటీ రిపోర్టు తెలుసుకుని నేడు మహాధర్నాల పేరిట దొంగ ధర్నాలు చేస్తున్నారని, ఇచ్చిన హామిని నెరవేర్చే ఘనత కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుంటే... చేర్యాలను గతంలోనే రేవిన్యూ డివిజన్ చేస్తామని హామి ఇచ్చి మరిచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పీటీసి గిరి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోల సాయిలు, సీనియర్ నాయకులు బందేల పాపిరెడ్డి, సిపిఐ ధూళిమిట్ట మండల కన్వినర్ వలబోజు నర్సింహాచారిలు పేర్కొన్నారు. శుక్రవారం ధూళిమిట్ట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోల సాయిలు అధ్యక్షతన జరిగిన పత్రిక సమావేశంలో స్థానిక సిపిఐ నాయకులతో పాటుగా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు చల్లా పద్మా రాజిరెడ్డి, సీనియర్ నాయకురాలు పెంటపర్తి భాగ్య బుచ్చిరెడ్డి, లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మీ, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్‌గౌడ్‌తో కలసి వారు మాట్లాడుతూ... నక్సల్ బరి ఉద్యమాలు, కమ్యూనిస్టుల ద్వారా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమాలు, ఆ తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పా టు కోరుతూ... తొలి, మలిదశ ఉద్యమాలు గొప్పగా సాగించిన ఉద్యమాల పోరుగడ్డ ధూళిమిట్ట, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల ప్రాంతాలని, స్థానిక ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఇక్కడి విప్లవ ఉద్యమాలలో బాధితులైన కుటుంబాల చరిత్ర పల్లాకు తెలుసా అని నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బందేల పాపిరెడ్డి, ధూళిమిట్ట మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు చల్లా పద్మా రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, ధూళిమిట్ట మండల ఉపాధ్యక్షులు పెంటపర్తి బుచ్చిరెడ్డి, బూర గంగాధర్, జిల్లా మహిళ సహాయక కార్యదర్శి సీనియర నాయకురాలు పెంటపర్తి భాగ్య బుచ్చిరెడ్డి, జిల్లా నాయకురాలు లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మీ, బెక్కల్ టెంపుల్ డైరెక్టర్లు చెన్నోజు బ్రహ్మాచారి, సాంబయ్య, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్‌గౌడ్‌తో పార్టీ మండల నాయకులు చెన్నోజు రాజు, నాచగోని మహేష్, పులి కనుకయ్య, సోషల్ మీడియా కన్వినర్ పొలదుగుల రాకేష్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి మూడు ఏళ్ల జైలుశిక్ష

ప్రజాపక్షం/రామాయంపేట,: ఫోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష విదిస్తూ మెదక్ సెషన్స్‌కోర్టు మెజిస్ట్రేట్ పి.శారద తీర్పు చెప్పినట్లు రామాయంపేట పోలీసులు శుక్రవారం తెలిపారు. మండలంలోని అక్కన్నపేట గ్రామానికి చెందిన మలజంగం చంద్రలింగంపై గతంలో రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదవగా విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడికి జైలుశిక్ష విదిస్తూ తీర్పునిచ్చారు.

# రేగోడు లో వైభంగా మైసమ్మ దేవి మహోత్సవం



ప్రజాపక్షం/రేగోడ్‌: మండల కేంద్రంలో శ్రీగడి మైసమ్మ దేవి మహుత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు గోవింద్ జీన్ అధ్వర్యంలో శ్రీగడి మైసమ్మ దేవిని ప్రతిష్టించి 41 రోజులు ఆయన సందర్భంగా మండల పూజ మహుత్సవం ని నిర్వహించారు గణపతి పూజ అభిషేకం అలంకరణ పూజాలు నిర్వహించారు అనంతరం హోమం నిర్వహించారు అన్నదానం ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో పూజారి శ్రావణ్ మాజీ పిఎస్ చైర్మన్ శ్యామ్ రావు రాధాకిషన్ జోగినాథ్ గౌడ్ అంజనేయులు విరప్ప గుప్త సంగమేశ్వర్ శంకరప్ప ప్రభాకర్ శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ రవాణాపై సంగారెడ్డి పోలీసుల ఉక్కు పాదం

నిషేధిత 32 కిలోల ఎండు గంజాయి స్వాధీనం



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: అక్రమ గంజాయి రవాణాపై సంగారెడ్డి జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపారు. మునిపల్లి పోలీసు సిసియస్‌పోలీసుల సంయుక్త ఆపరేషన్లో నిషేధిత 32 కిలోల ఎండు గంజాయి స్వాదీనం చేసుకున్నారు. అంతేకాకుండా 1 మహేంద్ర బోలేరో. పికప్ 1 మహేంద్రా బోలెరో షిఫ్ట్ కారు , 10 సెల్ పోన్లు ,రూ. 50వేలు సీజ్ చేసుకున్నారు. పోలీసుల అదుపులో ఏడు గురు నేరస్తులు వివరాలను అదనపు ఎస్పీ ఎ సంజీవరావు వెల్లడించారు. ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు కొండాపూర్ సిఐడి వెంకటేష్ మునిపల్లి ఎస్ఐ రాజేష్‌నాయక్ , సిబ్బంది సిసియస్ సిబ్బందితో కలిసి మునిపల్లి పోలీసు స్టేషన్ పరిదిలో గల కంకోల్ టోల్ ప్లాజావద్ద ఎన్‌హెచ్ 65 రోడ్డు పై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ముంబాయి వైపు నుండి హైదరాబాద్ వైపు అనుమానాస్పందగా వస్తున్న వైట్ కలర్ మహేంద్ర బోలెరో షికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అట్టి బోలెరో పికప్ వాహనం డ్రైవర్ సీటు వెనుకల ప్రత్యేకంగా రుచేసి అందులో 32 కిలోల ఎండు గంజాయి (08) ప్యాకెట్స్ ఉన్నట్లు గుర్తించి స్వాదీనపరుచుకోవడం జరిగింది. బలెరో పికప్ షిఫ్ట్ కారు లను 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ప్రెస్ మీట్ నందు డి వెంకటేశ్ సిఐ కొండాపూర్, సర్కిల్ ఎం రాజేష్ నాయక్, ఎస్ఐ మునిపల్లి వి. శివ కుమార్, ఇన్స్పెక్టర్ సిసియస్ సంగారెడ్డి పి,రామ నాయుడు ఇన్స్పెక్టర్ సిసియస్ సంగారెడ్డి శ్రీకాంత్‌ఎస్ఐ సిసిఎస్ సిసియస్ సిబ్బంద మాణిక్ రెడ్డి, ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్‌రేఖ్యా కానిస్టేబుల్స్ మతీన్, శశి అన్వర్, సలీం ప్రశాంత్‌వందాస్, ఉదయ్ కిరణ్, మోహాన్,నతీష్, ఆసీప్, మునిపల్లి పోలీసు స్టేషన్ సిబ్బంద తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి ఆర్‌బిఎస్‌కే భరోసా...

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్, వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల ఆరోగ్యానికి రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బీ ఎస్ కే )పూర్తి భరోసాను కల్పిస్తుందని, పిల్లల్లో కనిపించే సల్ప అనారోగ్య లక్షణాలు దీర్ఘకాలిక వ్యాధులుగా మారకుండా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అందిస్తున్న ఆర్ బి ఎస్ కే వైద్య సేవలు వారికి శ్రీరామరక్షగా మారుతున్నాయని, ప్రతి పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి స్క్రీనింగ్ చేపడుతున్నామని, సామాజిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడంతోపాటు వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులను మెరుగైన చికిత్సల కోసం ప్రత్యేక వాహనాల్లో సంబంధిత




దవాఖానాలకు తరలిస్తున్నామని, ప్రతి ఏడాది పాఠశాలలు ముగిసేలోపు వైద్య శిబిరాలతో విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులకు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స లు అందిస్తున్నామని, విద్యార్థుల, చిన్నారుల ఆరోగ్యంపట్ల ఆర్ బి ఎస్ కే (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దివ్య, ఫార్మసిస్ట్ సంధ్య, ఆశావర్కర్ భాగ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయుడు దుర్శేటి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## సత్తెమ్మను సన్మానించిన కెటిఆర్

**ప్రజాపక్షం/ధర్మపురి :** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తమ 5సంవత్సరాల పదవీ కాలం ముగియగా బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్‌లను కెటిఆర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మపురి పట్టణాభివృద్ధికి అనేక నిధులు అందించి సహకరించిన కెటిఆర్‌కు సత్తెమ్మ ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ప్రజల పక్షాన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి చిత్రపటం ప్రసాదాన్ని కెటిఆర్‌కు అందించారు. వారి వెంట సత్తెమ్మ కుమారులు సంగి రాజశేఖర్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ఫేస్‌బుక మిత్రుల ఔదార్యం

**ప్రజాపక్షం / ధర్మపురి:** ఒక వైపు భర్త మరణించడం మరోవైపు కూతురుకు క్యాన్సర్ వ్యాధి సోకగా వైద్యానికి ఇబ్బంది పడుతున్న నిరుపేద మహిళా కుటుంబానికి ఫేస్‌బుక్ మిత్రులు రూ.లు 1.31లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఆలపల్లి గ్రామానికి చెందిన వాడకొండవార్ రాజు, సరిత దంపతుల కూతురు నందిని(11) 7 నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతుంది. రాజు 4ఏళ్ల క్రితం మరణించగా భార్య సరిత కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న సరితకు కూతురు వైద్యం మరింత భారంగా మారింది.
నందిని సమస్యను సామాజిక మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించిన బాలిక వైద్య ఖర్చులకు సహాయం అందించాలని జనవరి 3న ఫేస్ బుక్‌లో పోస్టు చేశాడు. దాంతో స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు బాలిక తల్లి సరిత బ్యాంక్ ఖాతాకు రూ.లు 1.31 లక్షల విరాళాలు పంపించారు. దాతలు అందించిన విరాళాలతో బాలిక వైద్యం చేయిస్తున్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**ప్రజా పక్షం/వేములవాడ:** జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని ప్రతి డ్రైవర్ ఆరోగ్యంగా ఉండాలి డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని,సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఎం మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డుపై నడుచు పాదాచార్లను గమనించి సురక్షితమైన డ్రైవింగ్ చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఎఫ్ రామచంద్రం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గ్యారేజ్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, వీఆర్వో శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



## అగ్రహారంలో జరిగిన ఘటన దురదృష్టకరం..

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** ప్రజాస్వామ్య దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడుతూ పరస్పరంగా మనోభావాలను గౌరవించుకుంటూ సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా అన్నారు. వేములవాడ పట్టణంలోని మహమ్మదీయ మసీదులో శుక్రవారం పట్టణ కమిటీ ముఖ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అగ్రహారం ఆలయం వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని, అట్టి ఘటనను పట్టణ ముస్లిం కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మందిరం, మసీదు, చర్చి లాంటి ప్రార్థన మందిరాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. కుల మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్ పాషా, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రహ్మాన్, రషీద్ పాల్గొన్నారు.




## ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయము వేములవాడ నందు ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భమున గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కళాకారులు గద్దర్ గీతాలను ఆలపించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యత దినోత్సవం జరుపుకున్నామని తెలియజేస్తూ గద్దర్ జీవితాలను మనం ఎప్పుడూ గుర్తు చేసుకోవాలని తెలియజేస్తూ బండి వెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల వస్తావ్ కొడుకు నైజాము సర్కరోడా అంటూ వేల పాటలు పాడారని గుర్తుచేస్తూ మలిదశ పోరాటాన్ని మలుపులెన్నో తిప్పిన నన్ను కన్న తల్లులంటూ పల్లెల కలబోసిన పొడుస్తున్న పొద్దు మీద అంటూ ఎన్నెన్నో గీతాలను ఆలపించారని గుర్తుచేస్తూ గద్దర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం పక్షాన మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల పక్షాన ఘనంగా నివాళులు అర్పించినది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొద్దు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్, గాయకులు వ్యతిరే రవి గౌడ్, రాజు శ్రీ, రాజా రమేష్ వ్యాపారుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కూర దేవయ్య కళాకారులు గరిగంటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇకపై కాంగ్రెస్ వార్తలు రాయడం లేదు

**ప్రజాపక్షం/హుజూరాబాద్:** మా ఇల్లు మాకు కావాలంటూ హుజూరాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు శుక్రవారానికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ కో కన్వీనర్ కాయిత రాములు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నివేశన స్థలాల సమస్యపై నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని, ఇకపై కాంగ్రెస్ వార్తలు రాయకుండా ఉండాలని ప్రెస్‌క్లబ్ ఏకగ్రీవంగా తీర్మాణం చేసిందన్నారు. 20 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధించుకున్న ఇళ్ల స్థలాలపై కాంగ్రెస్ నాయకుడు కేసు వేసినప్పటికి దానిని ఉపసంహరించడంలో నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు జర్నలిస్టుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టియూడబ్ల్యుజె(ఐజెయూ) జిల్లా నాయకులు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సూద్, చిలుకమారి సత్యరాజ్, బొద్దు శ్రీనివాస్, జర్నలిస్టులు ఆంజనేయ స్వామి, కిరణ్ కుమార్, ముస్కె శ్రీనివాస్, నరసింహా రెడ్డి, కేదాశి శ్రీధర్, కామిని రవీందర్, పిల్లల సతీష్, మాచర్ల రాజు, సమ్మెట సతీష్, కేశబోయిన స్వామి, చందు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంవత్సరం పోలీస్ క్రీడల నిర్వహణకు కృషి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహణకు నోచుకోని తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలను ఇక నుంచి ప్రతి సంవత్సరం నిర్వహించేందుకు కృషి చేస్తామని ఐజి స్పోర్ట్స్ తెలంగాణ రమేష్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మూడవ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలను శుక్రవారం ఆయన ఖోఖో, హాకీ, వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించి మాట్లాడారు. జాతీయస్థాయి పోలీస్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు విశేష ప్రతిభ చాటి విజయకేతనం ఎగురవేయాలన్నారు. పోలీసు క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పోలీసు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడలతో శారీరక అభివృద్ధి, మానసిక వికాసం, ఉల్లాసం కలుగుతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని కలిగిఉండి క్రీడల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలను ఘనంగా నిర్వహిస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను ఆయన అభినందించారు. ఖోఖో క్రీడల్లో మంచి ప్రతిభ చాటుతున్న సిరిసిల్ల జోన్ అంతర్జాతీయ క్రీడాకారుడు వెంకటేష్‌ను ఐజి అభినందించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ డిఎస్పీ రామారావు, ఏసిపి విజయ్‌కుమార్, సిఐ మధు, ఎస్సై నరేష్ రెడ్డి తదితరులున్నారు.

**పోటీలలో విజేతలు వీరే..**

ఖోఖో ఫైనల్‌లో టిజిఎస్పీ రేంజ్ వన్ విన్నర్‌గా నిలిచింది. టిజిపి రేంజ్ 2 రన్నర్‌గా, మూడోస్థానంలో రాజన్న సిరిసిల్ల జోన్ 3 విజేతలుగా నిలిచాయి. కబడ్డీ మహిళల ఫైనల్‌లో విన్నర్‌గా రాచకొండ, రన్నర్‌గా యాదాద్రి జోన్ 5 నిలిచాయి. ఫుట్‌బాల్‌లో విన్నర్‌గా టిజిఎస్‌పి 1, రన్నర్‌గా హైదరాబాద్ కమిషనరేట్, బాస్కెట్‌బాల్ పురుషులలో విన్నర్‌గా హైదరాబాద్ కమిషనరేట్, రన్నర్‌గా కాళేశ్వరం జోన్, హాకీలో విన్నర్‌గా హైదరాబాద్ కమిషనరేట్, రన్నర్‌గా వరంగల్ కమిషనరేట్‌లు నిలిచాయి.

## సాధారణ సులభ కాన్పు కోసం యోగా

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలు సులభంగా సాధారణ కాన్పు అయ్యేందుకు తోడ్పడే వివిధ రకాల యోగాసనాలను ప్రభుత్వంచే నియమించబడ్డ ఆయుష్ విభాగానికి చెందిన యోగ శిక్షకునిచే అభ్యాసన చేయించారు. యోగ శిక్షకుడిగా ఎలిగేటి కృష్ణ నియమించబడ్డారు. గర్భిణీ స్త్రీలే కాకుండా ఆసుపత్రికి వచ్చే ఇతరులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని వైద్యశాల పర్యవేక్షకుడు డా.పెంచలయ్య కోరారు. ప్రస్తుతం ఆసుపత్రి సిబ్బంది కూడా విడతల వారీగా యోగ శిక్షణ పొందుతున్నారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలో ఉన్న గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని డా.పెంచలయ్య కోరారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

ప్రజాపక్షం/ముత్తారం : కట్టుకున్న భార్యను హత్య చేసిన కేసులో నిందుతునిపై నేరం రుజువు కావటం తో జూలపల్లి కి చెందిన కోల తిరుపతి కి జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ ముత్తారం మండలం ఖమ్మం పల్లి కి చెందిన కన్నం స్వరూప ను 22 సంవత్సరాల క్రితం జూలపల్లి గ్రామా నికి చెందిన కోల తిరుపతికి ఇచ్చి వివాహం చేశారు. తర్వాత వీరికి కుమారుడు పవన్ ,కుమార్తె శృతి ఉన్నారు. ఐతే కొలతిరుపతి కి వివాహమై 23 ఏండ్లు గా గడిచిన నిత్యం స్వరూప ను శారీరకంగా వేధిస్తూ కొట్టేవాడు. ఈ క్రమం లో నవంబర్ 6 2020 లో ఇంట్లో ఎవ్వరు లేని సమయం లో తిరుపతి తన భార్య స్వరూపను దిండు తో శ్వాస ఆడకుండా చేసి హత్య చేశాడు. దీంతో మృతురాలి సోదరుడు కన్నం రాజేం దర్ పిర్యాదు మేరకు అప్పటి కమాన్ పూర్ ఎస్ ఐ శ్యామ్ పటేల్ కేసు నమోదు చేసుకొని విచారణ చేప ట్టగా అప్పటి గోదావరిఖని 2 వ టౌన్ సీఐ కె.లక్ష్మీ నా రాయణ గోదావరిఖని కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానం లో ఈ కేసు విచారణ జరుగగా ప్రాసి క్యూషన్ తరుపున కమాన్ పూర్ కోర్ట్ కానిస్టేబుల్ అశోక్, కోర్ట్ లైజన్ ఆఫీసర్ కొత్తకొండ శంకర్ టూ టౌన్ ప్రస్తుత సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యం లో 16 మంది సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా కోర్ట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున తన వాదనలు వినిపించగా నిందితుని పై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు నిందితుడైన కోలా తిరుపతి కి జీవిత ఖైదు తో పాటు 1000 జరిమానా విధించారు. నేరస్థునికి శిక్ష విధిం చటం లో కృషి చేసిన పోలీస్ లను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్, డీసీపీ చేతన, గోదావరిఖని సబ్ డివిజన్ ఏసీపీ మడత రమేష్, అభి నందించారు.

## నిరుపేదలకు అన్నదానం

ప్రజాపక్షం/రామగిరి: సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేద లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఓసిపి టు లో హెడ్ ఓవర్ మెన్ గా పనిచేస్తూ, సెంటినరీకాలని లో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగి దొంతుల శ్రీని వాస్ సంతోషరాణి పెళ్లి రోజు సందర్భంగా నెలకు రూ.వంద ఆపదలో అండ అనే స్ఫూర్తితో ఏర్పడిన సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో రోడ్డు పక్కన గుడిసెలో నివ సిస్తూ దినసరి కూలీ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి భోజనం పాకెట్స్ లను అందివ్వడం జరిగింది. అనం తరం దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీ వల సింగరేణి యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి పెళ్లి రోజున చేసిన కార్యక్రమం చూసిన తరువాత మేము కూడా అన్నదానం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది వెంటనే సింగరేణి యువబలగం టీం వారిని సంప్రదించగా వారు ఒప్పుకోవడంతో పాటు అన్ని ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలి పారు. ఇలా పేద వారికి ఒక పూట భోజనం పెట్టడం చాలా ఆనందం ఇచ్చిందని ఇలాంటి ఒక గొప్ప మధుర జ్ఞాపకాన్ని మా కుటుంబా నికి అందించినందుకు సింగరేణి యువ బలగం సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞ తలు. మీరు కూడా మీ ఇంట్లో జరిగే సంతోష కరమైన సమయంలో ప్రత్యక్షంగా గాని , పరోక్షంగా గాని ఇలాంటి మంచి కార్యక్ర మాలు చేయాలని ఉండి వీలు కాకపోతే మీరు సింగరేణి యువ బలగం టీం ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మారుతి యాదవ్, పాశం శ్రీనివాస్, కట్ల రవి, గంది శ్రీనివాస్, చిరం జీవి,అడిగొప్పుల శ్రావణ్‌పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై బూడిద లారీలతో పరేషాన్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఎన్టిపిసి బూడిద తో వెళుతున్న ఓవర్ లోడ్ లారీ లతో వెళ్తున్న లారీలతో నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయని బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూడిద లారీలు కనీస నిబంధనలు పాటించకుండా, రోడ్డుపై ఓవర్ లోడుతో బూడిద తో వేగంగా వెళు తుండడంతో లారీలో ఉన్న బూడిద వెనకాల వెదజల్లుతూ వాహనదారులకు అదే విధంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఇంటి ప్రజలకు కూడా తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని, ఎన్ టి పి సి నుండి నిత్యం కరీంనగర్, జగిత్యాల , వరం గల్ పట్టణాలకు వందల లారీలలో బూడిదను ఓవర్ లోడ్ తో తీసుకు వెళుతన్నా వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగా మాత్రం చూసి చూడనట్లు ఉండడం ప్రజలకు శాపంగా మారిందని, బూడిద గాలిలో విపరీతంగా చేర డంతో వాటిని శ్వాసగా పీల్చుకోవడం ద్వారా ప్రజలు అనా రోగ్యం గురికావాల్సి వస్తుందని, లారీలు వెనకాల వెళు తున్న వాహనదారులకు కూడా బూడిద రావడంతో ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. లేనియెడల లారీలను ఆపి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నేత్రదానం మహా పుణ్యకార్యం



ప్రజాపక్షం/రామగిరి: నేత్రదానం మహా పుణ్య కార్యంమని లైన్స్ క్లబ్ సభ్యులు మాజీ జెడ్పిటిసి గంట వెంక టరమణారెడ్డి అన్నారు. శుక్రవారం రామగిరి మండలం,సెంటినరీకాల నీలో నివాసం ఉండే మాదారపు కేశవ రావు కూతురు మదారపు మమత సంస్మరణ సభ వారి సగృహంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ మరియు సదాశయఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చే సిన లయన్స్ ఆఫ్ సెంటినరీకాలనీ డైరెక్టర్స్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, వెంకటరమణారెడ్డి మరియు సదాశయ ఫౌండేషన్ తరు పున నూక రమేష్, కొండ సమ్మయ్య హాజరై మాట్లాడురు. కేశవరావు తమ కూతురు తమ నుండి భౌతికంగా దూర మైన చూపు ఇద్దరు అందులకు చూపు ప్రసాదించి ప్రపం చాన్ని చూసేలా చేయడానికి వారు బాధలో ఉండి కూడా గొప్పగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, దీనికి సహకరించిన కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి వారు పంపిన అభినందన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజే శారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళా ధర్ రెడ్డి, సభ్యులు ఎల్లంకి రామారావు,సత్య రెడ్డి,మేకల మారుతి యాదవ్ మరియు పాశం శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ ,రాజశేఖర్ రెడ్డి , అరెండ ప్రకాష్, సురేందర్ రావు,శ్రీకాంత్ రావు, బుడిగే క్రాంతి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా నిశాంత్ రావు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి మండలం లోని 30 గ్రామాల్లో విధులు నిర్వ హిస్తున్న పంచాయతీ కార్యదర్శులు శుక్ర వారం మండల నూతన కమిటీ ని రాఘవ పూర్ రైతు వేదిక లో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షులు గా దేవరానేని నిశాంత్ రావు, ప్రధాన కార్యదర్శి గా కల్లేపల్లి శ్రీలత, కోశాధికారీగా జనగామ శరత్ బాబు, ఉపాధ్యక్షులు గా కలవేణి శైలజ, సంయుక్త కార్యదర్శి గా తూముల రవి లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ఫయాజ్ లతో పాటు పంచాయతీ కార్యదర్శి లు శాలువా లతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీ విగ్రహానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/చందురి: మండల కేంద్రం లోని మహాత్మ గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయ కులు శుక్రవారం పాలాభిషేకం చేశారు.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత పంటి రామస్వామి మాట్లాడుతూ మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి పూల మాల వేసి నివాళులు అర్పించని మండల బీఆర్ఎస్ నాయ కులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడంతో ఆ విగ్రహం అపవిత్రమైందని అందుకే పాలతో విగ్ర హన్ని శుద్ధి చేశామన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వారు ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని 420 అనడం సిగ్గుచేటన్నారు.ప్రతి పక్ష నాయకుని హోదా మరచి ఫాంహౌస్ కే పరిమితమైన కేసీఆర్ ని అసెంబ్లీ కి రావాలని ముఖ్యమంత్రి ఆహ్వానిం చిన రాకపోవడం దేనికి నిదర్శనమో ఆత్మపరిశీలన చేసుకో వాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల కాలం లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిం దని,రానున్న రోజుల్లో అర్హులందరికి అన్ని పథకాలు చేరే విధంగా మండల నాయకత్వం పని చేస్తుందన్నారు.మహా త్ములను స్మరించుకోవడం తెలియని అజ్ఞానులను మన్నించి వారికి జ్ఞానం ప్రసాదించాలని మహాత్మున్ని కోరామ న్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గొట్టె ప్రభా కర్,కాంగ్రెస్ నాయకులు పులి సత్యం,దారం రాంచంద్రం,ఏఎంసి డైరెక్టర్ ఇంధూరి మధు,దెబ్బటి కిషన్,లింగంపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కాసర్ల గడ్డ పెట్రోల్ పంపు సమీపంలో ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వ ర్యంలో వాహన తనిఖీలు విస్తృతంగా చేపట్టారు.మంథని ఓడేడు ప్రధాన రహదారి అయిన కాసర్ల గడ్డ పెట్రోల్ పంపు సమీపంలో ఎస్సై నరేష్ తో పాటు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం వాహన తనిఖీలు ముమ్మరం చేశారు.గంజాయి, నాటుసారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదవీ విరమణ చేసిన ఉద్యోగి సన్మానించిన సింగరేణి అధికారులు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో జనరల్ మజ్దూర్ లైసెట్టి మల్లయ్య గారు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా శుక్ర రోజున యాజ మాన్యం గని పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గని మేనేజర్ రమేశ్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎగ్బాల్ షరీఫ్ మల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్య క్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి వన్ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, సీనియర్ నాయ కులు ఎ.సురేష్, నాయకులు నేరేళ్ళ తిరుపతి, గన్నెర్ల చెంద్రయ్య, నరేశ్, ఏగోళపు శంకర్, కొప్పుల లింగయ్య, సర్దార్, సంపత్ రావు తదితరులు పాల్గొని మల్లయ్య దంపతులకు పదవి విరమణ శుభా కాంక్షలు తెలపడం తో పాటు వారి యొక్క శేష జీవితం ఆనం దంగా, ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాపక్షం/రామగిరి: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజాపూర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. యైటింక్లన్ కాలనీకి చెందిన లక్ష్మి బుక్ సెల్లర్ నిర్వాహకులు వరమణి లక్ష్మణ్ సోదరుడు వరమణి సత్యనా రాయణ 13 వ వర్ధంతిని పురస్కరించుకుని ఉద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన లక్ష్మ ణ్ కు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మేరుగు రాజమౌళి, ఉపాధ్యాయులు మమత, సమతలతో పాటు విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/రామగిరి: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన దాసరపు తిరుపతి (48) అనే వ్యక్తి ఉరి వేసుకొని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలకు వెళ్తే తిరుపతి గత కొంతకాలంగా మద్యానికి బానిసై అనారో గ్యంతో బాధపడుతూ ఈ ఘాతుకానికి పాటుపడ్డాడు. ఉదయం ఇంట్లో నుండి వెళ్లి గుండారం రిజర్వాయర్ వద్ద గల ప్రకృతి వనంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘ టన స్థలానికి కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ కౌన్సిలర్‌కు నివాళులర్పించిన ఎంఎల్సీ

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: కొత్తకొండ అంజగౌడ్ గురువారం రోజున ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఎంఎల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం చికిత్స జరుగుతున్న సమ యంలో అంజగౌడ్ మరణించగా శుక్రవారం రోజున వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పట్టభ ద్రుల ఎంఎల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలి పారు.